అవసరాల రామకృష్ణారావు

కాలేజ్ కమిటీ సెక్రటరీ ౦ంచి వచ్చిన ఎపాయింట్‌మెంట్ ఆ రుచూస్తే వెంకటేశ్వరరావు ఉత్సాహం సగ చచ్చిపోయింది. అతను అనుకున్నట్టు ఉద్యోగం టౌనులో కాదు. అక్కడికి పదిమైళ్ళ దూరంలో ఉన్న ఒక పల్లెటూళ్ళో. వాళ్ళ మేనేజిమెంటుకిందే ున్న మరోకొత్త కాలేజీట అది. ఇంటికి రాగానే ర ంగ పై అడ్రసు. చూసీ, మొగుడి మొహంచూసీ ర్థం చేసుకోలేక మరింత ఉక్కిరి బిక్కిరి అయిండి రావు జరిగింది చెపుతూ అన్నాడు :

"మనం ఈ మారుమూల ల్లెటూళ్ళో ఉండలేక దీనికి ఎప్లై చేశాం. పట్నం ఏమోనని ఆశపడ్డాను. ఇంతాచేస్తే మళ్ళీ ఇలా ి దిక్కుమాలిన ఊరేనా ? వద్దని రాసేస్తాను."

"తొందర పడకండి. ంత మరీ పల్లెటూరు అయితే అందరు స్టూడెంట్స్, లెక్చరర్సు అక్కడెలా ఉండగలరు ? ఒకవే టౌన్‌నుంచి కాలేజీ బస్ ఏర్పాటు ఏదైనా ఉం మో ..."

"నోర్ముయ్. నిన్నెవరూ అడగలేదు. ఆడదాంతో ఆలోచిస్తే అఘోరించినట్టే ' అన్నాడు రావు ఆ కోపాన్నంతా భార్యమీద చూ స్తూ. అలాంటి కోపం అతని కళ్ళలోంచి వస్తుం ీ, నోటిలోంచి వస్తుందో, లోపల్నుంచి వస్తుం , రంగకి బాగా అనుభవమే. గదిలోకివెళ్ళి ఓ చ్చనోటు పట్టుకొచ్చింది. "పొద్దుట మనియార్డ ొచ్చింది. నాన్న పంపేడు. దీపావళికి మనం వె ళ్ళలేదుగా, బట్టలు కుట్టించుకోమన్నాడు."

"ఆయనంతలా ప్రాధేయ పడతాడుకాబట్టి పుచ్చుకోవలసి వచ్చింది. లేక ే నీ సొమ్ము అందుకోడానికి నాకేంఖర్మ ? ఆ ా బల్లమీదపెట్టి లోపలికివెళ్ళు, మా ఫ్రెండ్సు చ్చేవేళయింది." అన్నాడు రావు అటుతిరిగి. రంగ నోటక్కడ ఉంచి లోపలికి వెళ్ళిపోయింది. రంగావా ళ్ళనాన్న అంటూంటాడు 'ఆత్మాభిమానులమని త ంతతాము అనుకునే కొందరు మొగవాళ్ళు అత్త ారివైపు పూచిక పుల్ల పుచ్చుకోరు. మంచిదే! కా పుట్టింటినుంచి ఏమీ తేలేదని భార్యలను సాధించ క్షణం వుండదు. ఇలాంటి వాళ్ళందరికన్నా ా అల్లుడు కాస్త నయమే' ఆ మాట జ్ఞాపకంవచ్చి రంగకి నవ్వొచ్చింది. ఆ చప్పుడు వినబడి రా లోపలికొచ్చాడు.

"ఎందుకానవ్వు ?"

రంగ తలెత్తి మొగుణ్ణి చూసింది. ఆ మొహం చూడగానే మరింతగా న వ్వింది. ఇంతలో ఎవరో వచ్చి అతన్ని పిలిచారు.

"సంసారికి అంత విరగ ాటు పనికిరాదు. కాస్త అణచుకో" అతను వీధిలో కి వెడుతూండగా ఆమె పైటచెంగు నోట్లో దోపుకుంది. తలుపులు మూసివున్న ఒక గదిలో కూచుని ఇలా అనుభూతుల్ని అణుచుకోవలసిన అవసరం తనకేముంది ? కాపురానికి వచ్చిన కొత్తలో రంగని ఈ ప్రశ్న చాలా బాధించింది.

మొట్టమొదటి రోజుల్లో ఒకసారి వెంకటేశ్వర్రావూ, అతని క్లాసుమేట్సూ వీధిలో డ్రాయింగ్ రూంలో కూచుని ఏదో మాట్లాడుకుంటున్నారు. రంగ కాఫీ, టిఫినూ తెచ్చి అక్కడ బల్లమీద పెట్టింది. ఎవరైనా పలకరిస్తారేమో, భర్త తన్ని ఎవరికైనా పరిచయం చేస్తాడేమో అని అయిదు నిమిషాలు అక్కడ ఆగి చూసిందికూడా. నిరాశతో లోపలికి వెళ్ళిపోయింది. వాళ్ళని వెళ్ళనిచ్చి రావు చరచరా లోపలికి వచ్చాడు.

"నీకేమైనా మతుందా పోయిందా ?"

"అదే నేను మిమ్మల్ని అడగదల్చుకున్నాను. అలా నేను నిలబడిపోతే, వాళ్ళందరూ నన్ను గుచ్చి గుచ్చి చూస్తుంటే. కూర్చోమనైనా అనరేం ? నన్ను వాళ్ళకు యింట్రడ్యూస్ చెయ్యరేం ?"

"పరాయి మొగాళ్ళ పరిచయానికి ఎగబడే నీకు బుద్ధిలేకపోతే పోయింది. అలా ఎంకరేజ్ చెయ్యలేదేమని నన్ను తప్పు పడుతున్నావా ? గృహిణికి ఉండవలసిన ఆమాత్రం సిగ్గూ, లజ్జాకూడా వదిలేశావా ? ఇంట్లో ఇద్దరు నౌకరీ వెధవలుండగా అసలు నలుగురు మొగాళ్ళ మధ్యకి వచ్చే అవసరమేం కలిగిందంట నీకు ?"

మలినమైన హృదయంతో, వికారమైన మొహంతో రంగ తలెత్తింది.

"చూడూ ! ఇలాంటి వేషాలేం నాకు నచ్చవు. ఇంకేమీ అడక్కు. చెప్పించుకోకు - తెలిసిందా ?"

తాత్కాలికంగా నోరు అవునన్నా, కాదు కాదని మనసు రొదచేసింది. ఎత్తుగా, తెల్లగా, ఒళ్లుగా ఉన్న తన మొగుడునుంచి కొన్ని వందల ఏళ్ళ క్రిందటి భావాలు ఆమె ఆమోదించలేక పోయింది.

"అలా ఇద్దరం కలసి చల్లగాలిలో కొంత దూరం నడిచివద్దామా ?" అంది ఒకనాడు సాయంకాలం భర్త యింటికి రాగానే. చూస్తుండగా అతని కనుబొమ్మలు ముడిపడి పోయాయి.

"ఏం ? మనం యిలా చల్లగా సంసారం చెయ్యడం నీకిష్టంలేదా ?" ఎదురుచూడని ఈ జవాబుకి రంగ గిలగిల్లాడిపోయింది.

"ఇందులో తప్పేముందండి ? నేను మీతో వస్తానన్నానుగానీ మరెవరితోనైనా ..." అంటూ నాలిక కరుచుకుంది.

"పోనీ నీకంత సరదాగా ఉంటే అలాగే చెయ్యకూడదూ ?"

అయినా రంగ ఊరుకోదలుచుకోలేదు.

"మొగుడూపెళ్ళాం అన్నతరవాత సరదాలే ఉండకూడదండీ ?"

"అవి కథల్లో, సినిమాల్లో. సంసారాల్లో మాత్రం కాదు."

"మరి చెయ్యీ చెయ్యీ పట్టుకుని చిలకా గోరింకల్లా తిరుగుతున్న ఈ అశేష జనానికి ఈమాత్రం జ్ఞానం లేదంటారా ?"

"ఒకళ్ళ సంగతి నాకు అనవసరం. వెధవ్వేషాలేసి లోకం ఎలా తగలడిపోతోందో యింట్లో కూచున్న ఆడకూతుళ్ళకేం తెలుస్తుంది?"

"అందుకనే కాస్త మీకూడా నాలుగు వీధులూ చూపెడితే...."

రంగ వీపు చుర్రుమంది.

"ఇలాంటి బుర్రతిరుగుడు కబుర్లు ఇప్పుడు చెబితే చెప్పేవ్, మరెప్పుడూ చెప్పకు..."

రంగ భర్తతో మరెప్పుడూ అలా చెప్ప లేదు. కాని పక్కింటి శంకరీబాయి ముందు దుఃఖమంతా వెళ్ళగక్కుతుంది. ఆమె ఫకాలుమని నవ్వింది.

"మళ్ళీ పెద్ద వ్యాపారస్థుడి కూతురినంటావ్, ఆ మాత్రం వ్యవహార జ్ఞానమైనా ఒంటబట్టలేదు ఏమే అమ్మాయ్, నీకూ ? పొద్దుట పదింటికి వెడితే మళ్ళీ ఆయిద్దింటికిగాని యిళ్ళు చేరుకోరు మొగాళ్ళు. వాళ్ళతోనే ప్రపంచం అనుకుంటే మనకెలా కుదురుతుందీ ? వాళ్ళన్న కాస్సేపూ మాటకిమాటా అని కోపం తెప్పించడం ఏం గడుసుతనం ? ఇక వాళ్ళు యిల్లు దాటేక అన్నావా—వాళ్ళ ఏడుపు వాళ్ళదే, మన ఏడుపు మనదే"

"అంటే?" అంది రంగ భయంభయంగా. పక్కింటి ఆవిడ మళ్ళీ అర్థయుక్తంగా నవ్వింది. ఆ నవ్వులో ఏదో అపస్వరం లేచింది రంగకి. ఇంక అక్కడ వుండబుద్ధిపుట్టలేదు. అయితే ఆమె హితోపదేశం ఊరికే పోలేదు. బొత్తిగా తన ప్రపంచం తనదే అనుకోకపోయినా రంగ తెలివి కలిగి ప్రవర్తించడం మరిగింది. నిజం చెప్పి ఖతకదంకన్న చిన్నచిన్న అబద్ధాలు చేర్చడం హాయి అని గ్రహించింది. దూరమైపోతాడేమో అని బెంగపెట్టుకున్న భర్తను మరింత దగ్గరగా తిప్పుకోడం నేర్చుకుంది. లేకపోతే పాతకాలపు బూజుల్ని పటంకట్టి భద్రపరచే తన భర్త పల్లెటూరి కాపురం తను వద్దని పట్టుపడితే మాత్రం వినేవాడేనా ? 'ఈ పరాయి పల్లెటూళ్ళో మనవైపు మంత్రాలు వచ్చిన ఒక బ్రాహ్మణుడైనా కనపడ్డు. పూజా, వ్రతకల్పమూ చెప్పేవాళ్ళులేక ఆ మధ్య మంగళగౌరీ వ్రతమూ చెయ్యలేకపోయాను. వీర్రాఘవుడికి దీపం పెట్టుకుందామనుకున్నాను. అదీ కుదిరింది కాదు. మొన్నటికిమొన్న కార్తీక సోమవారం పూజా యిలాగే చేజేతులా చెడింది. భాష తెలియని ఈ దిక్కుమాలిన ఊళ్ళో ఏ నోమూ నాకు కుదరదు. పుణ్యమూ, పురుషార్థమూ కలసి వచ్చే మరోచోటికి నన్ను తీసికెళదామని యీయనకి తోచా తోచదు...'

ఈ మాట భర్త చెవినిపడ్డానికి వీలుగా మరి కాస్త గట్టిగానే అంది రంగ. పట్నవాసమనేది పతివ్రతా ధర్మానికి ఏమంత వ్యతిరేకంగా తోచ లేదు వెంకటేశ్వర్రావుకి. వెంటనే అప్లై చేశాడు.

## 2

పోనీ ఓమారు వెళ్ళి చూసొస్తే ఏం పోయిందని వెంకటేశ్వర్రావు తను పనిచేస్తున్న పల్లెటూరి

నుండి ఆ టౌనుకి వెళ్ళేగు. ట నులో ఉండి ప్రతి రోజూ బస్సుమీద పదిమైళ్ళు ెళ్ళిరావడానికి అవ కాశం ఉందో లేదో కనుక్కు ్నడు. కాలేజీ బస్ అంటూ ఏమీలేదుటగాని, ప్రతి రగంటకీ ఆ టౌన్ నుండి ఆ కాలేజీ ఉన్న గ్రామా కి బయలుదేరే స్టేట్ బస్లు ఉన్నాయట.

"ఇంత మరీ పల్లెటూళ్ళలో కాలేజీలు పెట్టడం దేవో పిచ్చి!" అన్నాడు రావు. అప్పుడే పరిచయ మైన బోటనీ లెక్చరరు భా స్కర మూర్తితో. అతను మొదట్నుంచీ రాష్ట్రేతర ఆంధ్రుడే. అతను చెప్పేడు "పల్లెటూరని ఆ పేరు ల ఒకవూరుపిల్లలే ఆ కాలేజీలో చదవరు. ఆ చుట్టుపక్కల అన్ని పల్లెలనుండీ వచ్చి చదువుకుంటా ు. వీళ్ళల్లో ఇప్పు డిప్పుడే విద్యాసక్తి పెరుగుతోం ."

ఆ అన్యరాష్ట్రం గురించి వెంకటేశ్వరరావు కార్లే మంచి అభిప్రాయం లేదు. దాని గురించి అట్టే పొగడ్డం వినలేకపోయాడు. "ానికేంగాని మీరు యిక్కణ్ణుంచి రోజూ వెళ్ళి వ ారా? అథారిటీస్ ఏలొ చేస్తారా?"

"ఇప్పటికేం అబ్జెక్ట్ చె య్యలేదుమరి. అదీ గాక ఈ టౌన్‌లో మా ఓన్ హా ుంది. పొద్దుటెళ్ళి సాయంకాలం వచ్చేస్తూంటాము."

"బహువచనం వాడుతు ్నరు."

"అవును నేనొక్కణ్ణేకా ). ఇంకా కెమిస్ట్రీ లెక్చరరూ, ఆయనా తెలుగాయన - సినిమాల వెర్రె క్కువ. అందుకని కంట్రీలైఫ్ లైక్ చెయ్యడు. తక్కిన యిద్దరు లెక్చరర్లూ మ భాషవాళ్ళు కాదను కోండి. ఇద్దరూ ఇంగ్లీషు చెబుతా . వాళ్ళతనే ఒక ఫిజిక్సు డిమాన్స్ట్రేటరు ఉన్నాడు. ఇందరం ఇక్క ణ్ణుంచి వెళ్ళివచ్చేవాళ్ళమే..."

"ఏమోబాబూ... నా వ ుకు నాకు తల్చు కుంటే భయం వేస్తోంది. ఉద్యో ం లేకపోతే పీడా పోయింది. ప్రతిరోజూ ఇర వై మైళ్ళు ట్రావెల్ చెయ్యడం, అందులో బస్సుమీద. మీకెంత ఓపికో ఏమో... నావల్లమాత్రం కాదు"

భాస్కరమూర్తి చిన్నగా నవ్వేడు.

"ఇది ఇవాళ నిన్నా ష ్టేందికాదు సార్. ఎకొాప్ సమస్య జటిలమైతే అది వేరే విషయం; స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్. కలక ాలో పనిచేస్తున్న మా పెద్దబావకి ఆఫీసుకి, యింటి పద్దెనిమిదిమైళ్ళ దూరం. కిక్కిరిసిన బస్సుల్లో, ట్రాముల్లో ఎలా వెళ్ళివస్తున్నారంటారు? అతని స ్సెంతో తెలుసా? పడిపోవేళ్ళ! మెడికల్ రిప్రజెం ేటివ్సూ, సేల్సు మెన్ వీళ్ళంతా మైళ్ళకొద్దీ తి క్కపోతే వీళ్ళ ఉద్యోగాలు ఎలాగ?"

ఇంతలో ఒకామె అక్కడ ొచ్చింది.

"మిస్ మనోరమా చట బెంగాలీ చెబు తారు."

"గ్లాడ్ టు మీట్ యు" అని ఆమె చెయ్యి చాపింది. అటు చూడనట్టు నటి ) వెంకటేశ్వర రావు పక్కకి తిరిగిపో యి, ఆ క్కణ్ణుంచి రహ స్యంగా ఆమెను చూడ్డం ప్రారం ంచాడు.

"ఆ మొహం అంత తెల్లగావుంది. ఇంకా అంత పౌడరెందుకు? ఆ మెడ అంత తెల్లగావుంది. ఆ ముత్యాల దండకూడా ఎందుకు? ఆ చేతులు అంత తెల్లగా ఉన్నాయి. ఆ దంతపు గాజులు దేనికి? అసలు మనిషే అంత తెల్లని మనిషి. మరీ అంత తెల్ల చీర ఎందుకు?"

వెంకటేశ్వరరావు తెల్లబోయాడు. ఇంతకు ముందు ఏ ఆడదానివల్లా తనిలా ఆకర్షితుడయింది లేదు. ఎవరిగురించీ ఇలా ఆలోచించిందీలేదు!

ఆమె భాస్కరమూర్తితో ఏదో అంటోంది. ఆ భాష రావుకి వచ్చి చావదు. "ఏమిటంటుంది ఆవిడ?" అని అడిగాడు.

"చెప్పమన్నారా?" అని మూర్తి ఆవిడ్ని అడిగాడు.

"చెప్పండి నేనేం లేనిమాటంటేకదా! నాకేం భయం?" అందావిడ.

"మరేంలేదు. నన్నుచూసి తెలుగువాళ్ళంతా నల్లగానే ఉంటారని ఆవిడ అనుకుందిట. ఇప్పుడు మిమ్మల్ని చూస్తే ఆ అభిప్రాయం మార్చుకోవలసి వచ్చిందిట. ఎండబడితే ఎరుపెక్కేంత తెలుపుతనం మొగాళ్ళకుండడం ఎంతైనా చిత్రంట."

"బాగుంది వరస" అన్నాడు రావు.

"ఏమిటంటారు ఆయన?" మనోరమ అడి గింది.


ఇద్దరూ గట్టిగా నవ్వేశారు. మూర్తి కాస్త మార్చి చెప్పేడు.


"ఆవిడకు ఈ టౌనులో బంధువులున్నారు కాబోలు...చూడ్డానికి వచ్చిందా ఆగ్రామంను ?" అని రావు అడిగాడు.

"లేదే! ఆవిడా రోజూ మాతోపాటు బసు లో వస్తూ పోతూ వుంటుంది."

ఈసారి వెంకటేశ్వర్రావుకి తల తీసేసి ట్ట యింది. మొదటి పరిచయంలోనే ఎండ కన్నెర సుకుమారుడుగా ఆవిడ తన్ను వేళాకోళం చేసి . ఎందుకూ పనికిరాని ఆడకూతురే ఈ బస్సు ప్ర ణానికి సిద్ధపడితే తనకేనా అంత చేతకానిది? రికి యీవిడకన్న తీసిపోయాడా తను? ఇన్నట్టు. తనకొకడికేకాదు. యావత్ మగజా

"ఏమిటండీ? ఏం డిసైడ్ చేశారు? కాలేజీలో జాయిన్ అవుతారా? లేక అక కంటిన్యూ చేస్తారా?" భాస్కర రామ్మూర్తి అ గాడు. "వచ్చేస్తానండీ... బస్ జర్నీ టీడియ గా ఉంటుందేమో అనుకున్నా. ఇందరుండగా నా లోపం? ఇవాళే కాలేజీ అధారిటీస్‌కి నా అంగీక ం తెలియబరుస్తా. ఈలోగా ఈ టౌన్‌లో నాకోస ి






యిల్లు చూసిపెట్టాలి. ఆర్టీసీ కన్సె న్ టికెట్ కి ఎలా అప్లై చెయ్యాలో చెప్పాలి" అనే డు వెంకటేశ్వ ర్రావు గబగబా ...

## 3

కొత్తకాలేజీ, కొత్త ప్రిన్సి పాలూ, కొత్త స్టూడెంట్సూ - పట్నంలో కొత్త ట్లో తమ కాపురమూ-యివేవీ తరువాతి ఆరునె ల్లో వెంకటేశ్వర్రావు ప్రిన్సుపుల్సుకి ఏమాత్రవ ం అడ్డురాలేదు. ఒకరి జోలికి వెళ్ళకుండా తన పన ో తను చూసుకుపోతాడనీ, ఇచ్చిన లెక్చరయినా ాగా ప్రిపేరయి స్టూడెంట్సుకి బాగా అర్థమయేలా చెబుతాడనీ అతనికి పేరుకూడా వచ్చింది. అయి ే మానసికంగా అతని పరిస్థితి వేరు. ప్రతిక్షణం మనోరమ అతనికి ఓ పెద్ద సమస్యాయి కూచుంది అదెలా పరిష్కరించడమో అతనికి అర్థంకూడ తాలేదు. ప్రతిరోజూ బస్సులో ఆమెతో ప్ర ాణమూ అతనికి తప్పలేదు. ఎంత తలొంచుకుని, ళ్ళు మూసుకుని కూచున్నా ఆమె ఆలోచన్లు అతన్ని విడలేదు.

విషయమేమిటంటే స్త్రీల షయంలో వెంకటేశ్వర్రావు మనసులో కొన్ని ప మితాలైన పరిధులున్నాయి. అవి మార్చుకోవల ్ అవసరం లేకుండా అతనికి ఈ పాతికేళ్ళూ గడిచిపోయింది. "మొగవాడు ఎంతపెద్దపదవిలో ంటేనేం, అతన్ని నడిపించేది ఆడదే" అనే అభిప్రా యం అతను ఏమాత్రమూ ఆమోదించడు. గృహ ిర్వహణ స్త్రీలూ పూర్తిగా నిర్వహించే రోజులు ఒకవేళ వచ్చినా వెంకటేశ్వర్రావు ఒప్పుకోడు. వంట చెయ్యడం, పిల్లల్ని కనడం యింతకుమించి ఆడదానికి ఉద్యోగమేమిటని అతని ప్రశ్న. మొగాడు పూర్తిగా చేతకానివాడైతేనే పెళ్ళాంచేత ఉద్యోగం చేయిస్తాడని అతని నమ్మకం. భర్త చనిపోయినా, లేదా ఉన్నా పరమ చవట దద్దమ్మ అయినా-తప్పని పరిస్థితుల్లో జీవనోపాధికోసం ఆడది సంపాదించవచ్చుననీ, అదయినా ఏ అప్పడాలువత్తో, ఏ వంటపనిచేసో - అంతకుమించి ఆడదాని ఉద్యోగం అతను భరించలేడు. రావులో చెప్పుకోతగ్గ లక్షణం ఉంది. అతని భావాలు సాధారణంగా పైకి వెలిగక్కడు. ఎవర్నీ తోనూ వాదించడు. కనీసం ప్రస్తుత పరిస్థితులతో పోల్చుకోడు. ఇంటిదగ్గరకూడా అతనికి అపజయం లేదు. అట్టే చదువుకోక సంసారపక్షంగా ఉన్న రంగనాయకిని తను చేసుకున్నాడు. మొదట్లో కొద్దిగా తెలివి తక్కువతనం చూపించినా తరవాత తరవాత రంగ తనకెన్నడూ మనఃక్లేశం కలిగించలేదు. తన మానసిక చిత్రం చెరుపుకోవలసిన అవసరం వెంకటేశ్వర్రావుకెప్పుడూ కలగలేదు. కాని ఇదేవిటీ మనోరమ? తను మనోరమను ప్రేమిస్తున్నాడా? మానసికంగా వ్యభిచరిస్తున్నాడా? లేదు. ఎంతమాత్రం లేదు. ప్రేమించడం మాట దేముడెరుగు! మనస్ఫూర్తిగా ద్వేషిస్తున్నాడు. ఆ ద్వేషాన్ని నిలుపుకొనే అవకాశాలు దొరక్క విచారిస్తున్నాడు.

ఆవిడ బెంగాలీ ఎమ్మేట. రావుకేమో ఆ భాష కొద్దికొద్దిగా వచ్చు. అప్పుడే ఏడాదై ఆప్రాంతాల్లో ఉన్నాడుగనక ఒహరు మాటాడితే ఓ మోస్తరుగా అర్థమౌతుంది. తను తిరిగి చెప్పలేడు. పోనీ ఇంగ్లీషులో మాటాడదామంటే అతని ఉచ్ఛారణ ఆమెకూ ఆమె ఉచ్ఛారణ అతనికీ ఇంపుగా ఉండక ఏమిటో మాట్లాడుకున్నామన్న సంతృప్తే మిగలదు. భాస్కరమూర్తయితే కొంచెం సీరియస్‌నెస్ ఉన్నవాడుగనక ఉన్నవున్నట్టు యింటర్‌ప్రెట్ చేస్తాడు. కెమిస్ట్రీ లెక్చరర్ మోహనరావుమాత్రం లేనిపోనివి చెప్పి వేళాకోళం పట్టిస్తాడు. ఆయినా పరాయి ఆడది ఆ డతో తనకి మాటలేమిటి? కాని ఈ మనోరమ అలా బతకనివ్వదే? తను ఒక్కక్షణమైనా నిశ్శబ్దంగా ఉండలేక పోవడమే కాకుండా ఎదుటివార్నికూడా నిశ్శబ్దంగా ఉండనియ్యదు. తన ప్రతీ అనుభూతీ ఎదుటివారు పంచుకోవాలి. చిన్నా, పెద్దా, ఆడా, మగా, కొత్తా, పాతా ఈ భేదమేలేదు ఆమెకి. నోరు మూసుకుని విని చెప్పిన దానికల్లా అవునని తలలూపే చచ్చురకం శ్రోతల్ని ఆమె ఏమాత్రమూ భరించలేదు. అలాంటి ఆమెను రావు ఏ మాత్రమూ భరించలేడు.

"చలనమూ, చైతన్యమూ, సౌందర్యమూ ఉన్న మానవులం మనం ఊరికే ఎలాపడుండగలం" అన్న ధోరణిలో మాటాడుతుంది ఆమె.

"బరితెగించినరకం!" అని అర్థం చేసుకుంటాడు వెంకటేశ్వర్రావు. చాలా నీటుగా ముస్తాబై వస్తుంది మనోరమ. ఎంతో అందంగా హుందాగా కనబడుతుంది. ఎక్కడా చెక్కు చెదరకుండా మడత నలగకుండా అలంకరించుకుంటుంది. కాని బస్సుప్రయాణం ఆమె 'ఎలిగెన్సును' హరించివేస్తుంది. నిజం చెప్పాలంటే ఆమె నలిగిపోడం బస్సు కుదుపువల్ల కాదు. అంతూ దరీలేని ఆమె కబుర్లవల్ల. అలా కబుర్లు చెబుతున్నప్పుడు ఆ కళ్ళు, ఆ చేతులు అలా నాట్యం చెయ్యవలసిందే. అయితే చిత్రమేమిటంటే అలా బస్సు దిగిన మనిషి తిన్నగా లేడీస్ వెయిటింగ్ రూంలోకి - కాలేజీలో ఆమెకు ప్రత్యేకించినది!-వెడుతుంది. లోపల అంతతక్కువ టైంలో ఎలా ఏం చెయ్యగలుగుతుందో యువతలికి వచ్చేసరికి రాత్రంతా అమ్మని తెగబరికి, కడుపు నిండా పాలు ఊనబట్టి, ఒళ్ళు తెలియని నిద్రతీసి, అప్పుడే మేలుకున్న పసిపాప కళ్ళలోని వెలుగులా నిర్మలంగా తయారయి వస్తుంది. "లోపల ఎంతెంత లోపాలు లేకపోతే ఇన్నిన్ని పై మెరుగులు దేనికి? ఆడదానికి అతి ముఖ్యమైనది శీలం. పాతికేళ్ళు పైబడినా యీమెకు పెళ్ళి కాలేదంటే - అలా కాకపోయినా ఇంత ఫైలాపచ్చీసుగా తిరుగుతోందంటే ఏనాడో చెడిపోయి వుంటుందని స్పష్టంగా తెలుస్తోంది. అవి కప్పెట్టుకోడానికే ఇన్ని నాటకాలు ఆడుతోంది" అనుకున్నాడు వెంకటేశ్వర్రావు. కాని దానికి ఒక్క రుజువు దొరక్క అతని మనసు బాధపడింది. "ఇలాంటివాళ్ళు పైకి తేలతారా నా వెర్రిగాని!" అని సమాధాన పరుచుకుందామన్నా అతనికి ఉండబట్టలేదు. ఎప్పుడూ ఏ విషయమూ ఎంత తెలిసిన వాళ్ళదగ్గరైనా ఎక్స్‌ప్రెస్ చెయ్యడం ఎరగని అతను ఈ విషయం తెలిసిన ఇద్దరు ఆంధ్రా లెక్చరర్ల దగ్గిరా వెళ్ళగక్కక తప్పలేదు.

"రామ రామ! ఆమెగురించి అంత నీచంగా మాట్లాడ్డం ఘోరం!" అన్నాడు భాస్కరమూర్తి. అంతేకాదు. ఆమె గొప్పతనాన్ని గంటల తరబడి చెప్పడం ప్రారంభించాడు. రెండేళ్లై ఆమెను ఎరుగునట. వెకిలితనం మచ్చుకైనా లేదుట. వాళ్ళది చాలా సాంప్రదాయమైన పెద్ద కుటుంబమట. వాళ్ళ

**కీరవాణి**

పంజరం తలుపు తెర వుండటంచూసి పిల్లి చిలకని పట్టుకుందామని మెల్లగా వస్తోంది! చిలక "ఏయ్ ఎవరు నువ్వు?" అని దించింది.

పిల్లి హడలిపోయి "సారీ తమరు చిలకేమో అనుకున్నానండీ. పొరపాటైంది" అని పారిపోయింది.

కుటుంబానికి మనోరమ కొంతవరకు ఆర్థికసాయం కూడా చేస్తున్నదట.

"ఆ చల్లని చిరునవ్వు వెనక, ఆ తెల్లని బట్టలవెనక, చక్కని హృదయం కూడా వుంది. ఓసారి బస్సులో ఏం జరిగిందనుకున్నారు! బస్సు కుదుపుకి, అది రాత్రయినా, పగలయినా, సగం పైగా ప్రయాణీకులు నిద్రకి ఉపక్రమించడం మీకేం తెలియని విషయం కాదుగదా, రావుగారూ? ఆవాళ మనోరమ పక్కసీట్లో ఓ పదేళ్ళ కుర్రాడు కూచున్నాడు. తలనిండా బాగా నూనె రాసుకున్నాడు, మనోరమ ఆవాళ కొత్తచీర కట్టుకొచ్చింది. వాడు నిద్రలో జోగిజోగి ఆమెమీద పడటం, ఆమె చీర భుజందగ్గిర పెద్ద నూనెమరక అయిపోయింది. ఈ సంగతి చూసి పక్కనే వున్న ఆ కుర్రాడి తల్లి వాడ్ని ఓ లెంపకాయ వేసింది. మనోరమ ఏమాత్రమూ విసుగయినా కనబరచకపోగా తన గురించి ఆ కుర్రాడు దెబ్బతిన్నందుకు ఎంతో బాధపడి, బస్సుదగ్గిరకి అప్పడాలు అమ్మొస్తే వాటికి కొనిపెట్టి ఊరుకోపెట్టింది. ఇంకా అది వయమే. మరోసారి...."

"ఎందుకులెద్దురూ.... నేను కొంతవరకూ చూస్తున్నానుగదా..."

"అలా కాదు.... వినండి. ఒకావిడ ముగ్గురు పిల్లల్ని వెంటబెట్టుకుని బస్సెక్కింది. మనోరమ పక్కనే కూచుంది. ఇద్దరు పిల్లల్ని ఒకవైపు కూచోపెట్టుకుని మూడోవాణ్ణి-చంటిపిల్లాణ్ణి-తొడ మీద బోర్లపెట్టి జోకొట్టింది. వాడు కాస్త దర్జాగా మనోరమ పెద్దెను చీరమీదకు చాచాడు. ఆమె ఏమీ అనకపోగా ఆ కాళ్ళని తన ఒడిలోకి లాక్కుని మృదువుగా వాణ్ని జోకొట్టింది. వెల్లకిలా పడుకుని ఇంద్రభోగం అనుభవిస్తున్న ఆ గుంట నాగమ్మ ఊరుకోవచ్చా? మరుక్షణం ఫౌంటెన్‌లోంచి వచ్చినట్టు, ఆమె కళ్ళూ బుగ్గలూ పావనం చేశాడు. అక్కడ మనోరమ కాక మరెవరున్నా పెద్ద రాద్ధాంతం జరిగి వుండేదే! బట్టలు పాడయినందుకు కాకపోయినా బస్సులోవాళ్ళు నవ్వినందుకయినా మరొకరు ఆ పాపను బజాయించి వుందురు. 'మిస్చవస్ రాస్కెల్' అంది నవ్వుతూ. పాపం పక్కనున్న ఇల్లాలు మరీమరీ క్షమాపణచెప్పుకుంది.

"డోన్ట్ వర్రీ సిస్టర్.... మనం ఆడవాళ్ళం. ఎప్పుడో అప్పుడు ఇలాంటి అవస్థలకు సిద్ధంగా వుండవలసిందే!" అంది తేలికగా.

"పిల్లల్ని కన్నవారుకాబట్టి మీరు అర్థం చేసుకున్నారు. ఇంకోళ్ళయితే ఎంత గొడవచేద్దురో!" అంది ఆ పిల్లలతల్లి ఆమెగురించి తెలీక, మనోరమ నవ్వేసి ఊరుకుంది.

"ఎందరమ్మా మీకు పిల్లలూ? అని మళ్ళీ ఆవిడే అడిగింది. మనోరమ ఏం జవాబు చెప్పి వుంటుందో మీరు ఊహించగలరా రావుగారూ?"

భాస్కరమూర్తి ప్రశ్నకు వెంకటేశ్వర్రావు కళ్ళు చిట్లించి జవాబు చెప్పేడు.

"దీనికి పెద్ద ఊహించలేనిదంటూ ఏముంది! జవాబుగా మళ్ళీ నవ్వేసి వుంటుంది"

"అదేం కాదు, మనోరమ చెప్పిందీ— ప్రస్తుతం నాకు రెండొందల యాభైమంది పిల్లలు అని!"

"అంటే ?"

"ఆ మాత్రం పోల్చుకోలేరా? మన కాలేజీ స్టూడెంట్సు మొత్తం అంతేగదా" భాస్కరమూర్తి మనోరమ గురించి యింకా చెప్పబోతుండగా వెంకటేశ్వర్రావే వినలేక అక్కణుంచి ఏదో పని పెట్టుకుని బయటకు వెళ్ళిపోయాడు. అతనిలో ఈర్ష్య అగ్నిహోత్రం మరింత ప్రజ్వలించింది. మోహన రావుతో మాటాడినపుడు మాత్రం అంత బాధ లేదు. కారణం మోహనరావు యింకా చిన్న కుర్రాడు. ఎలాబడితే అలా మాటాడగలడు.

"భాస్కరమూర్తి ఆవిడంతలా వెనకేసుకు రావడంలో అర్థం లేకపోలేదులెండి" అన్నాడు అదోలా నవ్వుతూ. వెంకటేశ్వర్రావుకి కాస్త ప్రాణం తెప్పరిల్లినట్లయింది.

"మనం ఎందరుండనీండి. షి ప్రిఫర్ టు సిట్ బై హిజ్ సైడ్ ఇన్ ది బస్, ఏంచేతంటారు?"

రావు మోహన్‌తో కలసి హాయిగా నవ్వేడు.

"మరి చెప్పరేం?" అంటూ స్పెషల్ టీకి ఆర్డరిచ్చేడు. అయితే దానికి రుజువు ఆ మర్నాడే దొరకడంతో రావుకి ఇంకా ఈ ప్రపంచం ఎందుకు భగ్గని మండిపోలేదో అర్థమయింది. ఆవేళ లాస్టు పిరియడ్ క్లాస్ పూర్తిచేసుకుని రావు మోహన్‌తో కలసి బస్సుదగ్గిరకి వచ్చేసరికి కాస్త ఆలస్యమైంది. బస్సు నిండిపోడంచేత నిలబడవలసి వచ్చింది. ఎక్కడో ముందు సీట్లో మనోరమా, భాస్కర మూర్తీ వుండడంచేత, బస్సు క్రిక్కిరిసి వుండడం చేత వీళ్ళకి వాళ్ళెక్కడ వున్నారో సరిగా కనబడ లేదు. ఇంక టౌను ఒకటి రెండు మైళ్ళుందనగా మోహన్ అటుచూడమని రావుని మోచేత్తో పొడిచాడు.

"ఫరవాలేదు. యు కెన్ రెస్ట్ ఆన్ మీ" అంటోంది మనోరమ. భాస్కరమూర్తి కళ్ళు మూసుకుని ఆమె భుజంమీద తల వాల్చుకుని పడుకున్నాడు.

'నిండు బస్సులో పట్టపగలు ప్రేమ పారవశ్యం! ఆ రెండూ వదిలేస్తే సకీ ప్రపంచంలో ఎలాగేనా బతకొచ్చు' అన్న మోహన్ ఆ క్షణంలో రావుకి ఆప్తమిత్రుడైపోయాడు. 'కేవలం లెక్చరర్లే కాక టౌను నుంచి ప్రతిరోజూ విలేజికి వచ్చి చదువుకునే స్టూడెంట్సూ ఎప్పుడూ బస్సులో వుంటారు. కనీసం వాళ్ళున్నారనయినా...'

"దీనికి ఏదోఒకటి చెయ్యాలి. ఈ మనోరమ లాంటి వాళ్ళని రూపుమాపుతేగాని ఈ దేశం బాగు పడదు" అన్నాడు రావు.

బస్సు దిగి వాళ్ళు వెళ్ళిపోయాక అతను ఉండబట్టలేక పక్కనున్న స్టూడెంట్‌తో అన్నాడు.

"చూశావుటోయ్ వైకుంఠం, ఈ ముక్తి సంగతి ఏమన్నా బాగుందీ?"

"ఏం బాగులేదు సార్. పాపం బస్సులో చాలా బాధపడిపోయారు. బెంగాలీ లెక్చరరు ఆయన్ని హాస్పిటల్‌కి తీసికెళ్ళేరు. ఉన్నట్టుండి ఒక్కసారి వచ్చేసింది, నూటనాలుగు జ్వరం!"


"ప్రేమ జ్వరం కాబోలు!" అన్నాడు మోహన్, రావు చెవిలో. కాని రావుకి ఆ సమాధానం ఏమాత్రమూ తృప్తినివ్వలేదు.

## కుడి ఎడమైతే పొరబాటులేదోయ్

లేత పూతలే!
పాలు నలుపా?
పిలిపిగా పిలిచి
చింపని పంచి (లేక) పంచని చింప
తిట్టి కొట్టితి
రాయ నీయరా
రాలేదు లేరా
పలకం కలప
తలలో లత
కానీ నీకా? (లేక) నీకా కానీ?
కోపి తీసికో
వాడీ, నీడీవా?
చంపింపగా పంపించ
(లేక)
పంపించగా చంపింప

ధారి వారిధా?
కాలితే తెలికా? (లేక) తెలికా కాలితే?
కవ్వ మివ్వక
నీడ పడనీ!
కట్ట కట్టక
పిలకలు కలపి
మురారి రాము (ఒక పేరు)
వాయ తీయవా?
తాగు అగుతా.
వేయ నీయవే!
కాలి వేలికా?
కడపటి పడక
దూకలేవులే కదూ?
దాగదు గదా!

"అందే శ్రీనివాస్, సుభాష్"




4

"ఏమోగాని మీరు మునప · వుండడం లేదు. పరధ్యానం ఎక్కువైపోయి ది" అంది రంగనాయకి ఒకనాడు భర్తతో. అత మీ మాటాడ లేదు. "మునపటి కాలేజీయే నయం నిక్షేపంలా వుండేవారు. ఇక్కడ నీళ్ళు అవీ ఒం బట్టలేదేమో, సన్నబడిపోతున్నారు. అనవసరంగా నే పల్లెటూరు పల్లెటూరని మిమ్మల్నిక్కడికి లా చ్చాను... నిత్యం మైళ్ళకుమైళ్ళు యీ బస్సు ప్ర యాణం మీకు పడ్డట్టులేదు".

రావు అప్పటికీ మాటాడలేదు

"మునపటి ప్రిన్సుపాలుక ఇతనెంతో మంచివాడన్నారు. ఎవళ్ళపని వాళ్ళు సుకుపోవడమే గాని కాలేజీలో ఎలాంటి రాజకీయాల లేవన్నారు. మరి మీకొచ్చిన చికాకు ఏమిటి?"

"నీతో చెప్పవలసింది కాదు. నువ్వు తీర్చేది కాదు. పనేదో నువ్వు చూసుకో-లోపలికి పో... నాకు కా జీకి వేళయింది. ఎప్పుడూ అ వీధి గుమ్మం లోనే అ హరించకు. కాస్త అప్పుడప్పుడు లోపలికి కూడా గులడుతూండు".

ెంకటేశ్వర్రావు బస్సుస్టాండువైపు గబగబ డచిపోయాడు. అయిదునిమిషాలు అక్కడే నిలుచుని చూసింది రంగ. మూతి విరిచింది. చేతులు వెక్కిరి చినట్టు తిప్పింది. భళ్ళని తలుపు వేసేసింది. అరగం లో భోజనమూ పై పనీ ముగించింది. పెట్టె తె చి పర్సుతీసింది. రెండు పదిరూపాయల నోట్లూ, నాలుగు రూపాయి నోట్లూ, రెండు రూపాయ ల చిల్లరా పర్సులో వేసుకుని పెట్టెతలుపు వేసేసిం ది. శుభ్రమైన చీరా, జాకెట్టూ వేసుకుని మరోమ రు తల దువ్వుకుని, పౌడరద్దుకుంటే బాగుణ్నే ా అనిపించింది ఆమెకు. బీరువాలో బిగించ బడిన అద్దంవైపు చూసుకుంటే, 'ఎబ్బె. ఇప్పటికే ఆలస్యమైపోయింది' అనుకుని గబగబా వీధి తాళాలు వేసుకు వీధినిబడి తొందరగా నడవసాగింది. దారిలో దాసీమనిషి ఎదురుబడి ఆ స్పీడు చూసి నవ్వుతూ అంది.

"పరుగేనా పెట్టండి తల్లీ. అనక పని చెడిపోయేను".

"ఒసే మంగీ నోరుముయ్యి....నేనిలా వెడుతున్నానని బాబుగారికి ఎవరివల్ల తెలిసినాసరే ముందు నీ పీక నొక్కుతాను తెలిసిందా?"


"అలాగే. చెప్పకుండా ఉన్నందుకు లంచం ఏమిస్తారు?"

"పీక నొక్కకపోడమే!, వెళ్ళు అంట్ల గిన్నెలు ఎదురు చూస్తున్నాయి." రంగ తాళాలగుత్తి తీసి ఒక తాళం వేరే తీసియిచ్చింది. అది అందుకుని మంగి వెళ్ళిపోయింది. రంగ మరింత చకాచకా నడుస్తూ ఒక యింటిముందు ఆగింది. ఒక్కసారి అటూ యిటూ చూసి లోపలికి వెళ్ళిపోయింది. అది ఆదర్శ మహిళామండలి. అక్కడ ఉదయము పది మొదలు సాయంకాలము నాలుగు వరకు ప్రతిదినము దబ్బేసి పేకాట ఆడబడును.

సరిగ్గా ఇదే సమయంలో వెంకటేశ్వర్రావుతో మనోరమ బస్సులో అంది.


"ఎన్నోసార్లు మీమిసెస్‌ని చూపిస్తానన్నారు. ఒకేఊళ్ళో ఉన్న మనకు ఇది యింత యింపాజిబుల్ థింగ్ అంటే ఎవరేనా నవ్వుతారు. ఈ ఆదివారం మీ ఇల్లెక్కడో నేనే వెతుక్కు వస్తాను. వస్తే తగిలెయ్యరుగదా? ఏమో! ఆవేళకి మీ శ్రీమతిని ఎక్కడికైనా పంపించేస్తే! అలాకాదు. చెప్పాపెట్టకుండా నేనే ఎప్పుడో వచ్చి మీ ఆవిణ్ణి ఎత్తుకుపోతాను. అప్పుడు మీరే నన్ను బతిమాలుకోవలసి వస్తుంది. అయినా ఈ ఇరవయ్యో శతాబ్దంలో ఇంకా యింత అర్థాంగాన్ని ఏమిటండీ మీరు? ఒక్కసారైనా ఆవిణ్ణి మీకూడా పైకి తీసుకురారేం? అసలు ఈయనకి పెళ్ళైందా అని? భాస్కరమూర్తిగారూ! మీరు మిసెస్ వెంకటేశ్వర్రావును చూశారూ?"

"బాగుంది, ఆడాళ్ళ కంటపెట్టడానికే ఆయనికి భయం. ఇక మాలాంటి మొగముండాకొడుకులికి చూపిస్తాడూ, ఇంకేమైనా ఉందా?" బుగ్గలేకాక మెడంతా ఎర్రపడేదాకా మనోరమ నవ్వింది. అలా విరగబడి నవ్వుతున్న మనోరమ పక్కని రంగని తలుచుకుంటే ఒక్కసారి అసహ్యంతో రామారావు మనసు వికలమై పోయింది. "నేనే ఎప్పుడోవచ్చి మీ ఆవిణ్ణి ఎత్తుకుపోతాను." అన్న ఆమె మాట తరతరాల మన భారతీయ సంస్కృతికి గొడ్డలిపెట్టుగా అతనికి తోచింది. "నీతికీ నిబంధనకీ ఎప్పుడయితే కట్టుబడి వుండదో అప్పుడే ఆడది చెడింది. ఆడది ఎప్పుడిలా రచ్చకెక్కిందో ఆనాడే దేశం నాశనమయింది." అనుకున్నాడతను. "రేపొద్దున నాకూ ఆడపిల్లలు పుడతారు. ఇలాగే చేజేతులా భ్రష్టుల్ని చేస్తానా? ఇంట్లోనే తెలుగూ, లెక్కలూ చెప్పిస్తాను. పదహారు వెళ్ళకుండా పెళ్ళిళ్ళుచేసి అత్తారిళ్ళకు సాగనంపుతాను. పతివ్రతా తిలకాలైన నా



తాను మెచ్చిన కొమ్మ
తనకు బంగారు బొమ్మ
వలపు గుడ్డి కథమ్మ
ఓ కూనలమ్మ

ఎవుడో పరిణయమైన
ఈడ వుండదు కాన
ఆడ దనపడె చాన
ఓ కూనలమ్మ



కురులు దువ్వు విధాన
చెలుని దువ్వెడి చాన
నిజముగా నెరజాణ
ఓ కూనలమ్మ

రంకు కంకల మగడు
రాజపెట్టిన నెగడు
రమణి ప్రేమకు తగడు
ఓ కూనలమ్మ

కుమార్తెలు ఏ యింట్లో పాద పెడతారో అక్కడ
మళ్ళీ మన సత్సాంప్రదాయం ం పోసుకుంటుంది.
భారతమాత మొహం మళ్ళీ కళకళలాడుతుంది"
రావు తెల్లని బుగ్గల్లో తగుమా ం అరుణిమ తొంగి
చూసింది.

"మనం చెప్పిందంతా ని రావుగారు "చెలి
పతి" ద్వారా వారి భార్యకు ందచేస్తున్నారనుకుం
టాను. కావలిస్తే ఆ మొహం గాడండి."

భాస్కరమూర్తి, మోహన్ నవ్వేరు.
మోహన్ అన్నాడు.

"అతని తియ్యని కల పాడుచెయ్యకండి
పాపం."

"అక్కర్లేదు. మనం న్ననుకున్నా ఆయన
ధోరణి ఆయనదే."

వెంకటేశ్వర్రావు గట్టి జవాబు చెబుదా
మనుకున్నాడు. కాని సమయా కి అతని నోటంట
మాట పెగల్లా. భాష సరిగ్గా ప ుబడక తీసుకున్న
వస్తే అతను చెప్పలేదు కూడా . పైకి కక్కలేని
జవాబులుమాత్రం అతనిలో డీగానే ఉంటాయి.


"వారి వాదికాక నీ ధో కి నా ధోరణి ఒక
దెలా అవుతుందే మనోరమా ? అసలు నీకు ఇంకో
కరిలో పోల్చుకునే యోగ్యతెక్క డిది ? తప్పుదారిన
నడిచే నీలాంటి వాళ్ళకి విద్యా ర్థైనా వారి దుస్థితికి
ముందు విచారించాలి. ఈ పా కైనా నీకు తగిన
మాదపేను ఒకటి తగిలించి క్ల సులోకొచ్చేసరికల్లా
ముప్పతిప్పలూ పెట్టని విద్యార్థు అమాయకత్వానికి
విచారించాలి. ఇలాంటివాళ్ళని తెలుసుండి ఉపేక్ష
చేస్తున్న పరిపాలకవర్గం చేత నితనానికి విచారిం
చాలి. కాని, మనోరమా! నీ ఆటలు ఎల్లకాలం
సాగవు. ఎల్లకాలం ఇలాగే వ్వుతూ గడపగల
నమకోడానికి నీ జీవితంలో ప్పుకోతగింది ఏం
సాధించావు గనక ? ఇంత బ రంగంగా విచ్చల
విడిగా తిరుగుతున్న నీకు పెళ్ళి ది గగన కుసుమం
కదా!" వెంకటేశ్వర్రావు తనలో తనే నవ్వు
కున్నాడు.

"అల్లరి చిల్లరి తిరుగుళ్ళే తిరిగావుగాని
చల్లని సంసారం అదెంత చక్క నిదో అనుభవించే
గీత పాపం నీకు లేదుకదే!" అని అతడు గర్వ
పడినన్నాళ్ళు పట్టలేదు. ఆ వ సుసటివారం ఆమె
నాలుగు రోజులు వరుసగా శల పెట్టింది. ఎవరి
తోటీ ఎక్కువ ఏమీ మాటాడక రిజర్వుడుగా ఉండే
రావుకి ఏ కబురయినా అందరిక ంతే ఆఖరున తెలి
యడం మామూలే. అదైనా ఆ మోహన్‌వల్లే తెలి
సింది."

"మీరు వినలేదా ఏమిటి మనోరమా ఛటర్జీ
పెళ్ళి నిశ్చయమైందిట!" రా వ 'షాక్' లోంచి
తేరుకోక పూర్వమే అతను మళ్ళీ చెప్పేడు.

"అతనుకూడా ఎమ్మెస్ . ఫస్టుక్లాసేకాక
యూనివర్సిటీ ఫస్టుట. రిసెర్చి స్కాలరుగా ఉంటు
న్నాడట."

వద్దనుకున్నా ఆ కబుర్లు చెవులో పడ్డాయి.
వద్దనుకున్నా మనసు ఆలోచిం చడం మానలేదు.
ఎవరో ఎరక్క ఈ ఉచ్చులో కుక్కుకున్నాడంటే






అ వేరేవిషయం. ప్రఫుల్ల చంద్రకుమార్ ఆవిడ
మేనత్త కొడుకేట.

మానసికంగా తనకు జరిగిన ఈ అప
జయాన్ని వెంకటేశ్వర్రావు ఎంతమాత్రం తనలో
ఇముడ్చుకోలేకపోయాడు, ఎప్పుడూ లేనిది ఆవేళ
లెక్చరు క్లాసులో కొన్నితప్పులుచెప్పేడు. ధైర్యమూ,
తెలివితేటలూగల ఒక కుర్రవాడు అవి ఎత్తిచూపిస్తే
అనవసరంగా ఇరిచేపై క్లాసంతటినీ తిట్టిపోశాడు.
క్లాసంతా వాకౌట్ చేద్దామనుకున్నారుగాని సమయా
నికి ప్రిన్సిపాలువచ్చి సర్దిచెప్పేడు. ఆ దెబ్బతో రావు
మూడ్రోజులు క్యాజువల్ లీవు పెట్టేశాడు!

ఆ మూడురోజుల్లో ఇంటిదగ్గిర వెంకటేశ్వ
ర్రావు సజీవసమాధి అనుభవించాడు. ఆ బాధ
మింగలేనిది, కక్కలేనిది. ఆ విసుగంతా సహ
జంగా సహధర్మచారిణిమీద చూపించాడు. భర్త
యింట్లోచేరి ఆమె నిత్యకృత్యానికి అడ్డురావడ
ఆమెకూడా సహజంగా సహనం కోల్పోం
ఎప్పుడూ లేనిది మాటకు మాట జవాబు చెప్పి
దాన్తో అతను రెచ్చిపోయి నాలుగు తగల్నిచ
"ఆడదాని బతుకు అధ్వాన్నపు బతుకు. ఎంత
పుడితేనేం ఒహరి పంచచేరి, అణిగి వున్నా
అంది రంగ ఏడుస్తూ. రావుకి ఆ మాటలో
అర్థం తోచింది. అతని చిక్కులన్నీ విడిపోం
యింది. ఎప్పుడూలేన్ది రంగని దగ్గరకు తీస
అనునయించాడు. "అఖర్లేదు. అవతరికె
మీరు మునపట్లా లేరు. కొన్నాళ్ళు దూరమై
నా విలువ మీకు తెలిసిరాదు. నాన్నదగ్గిరకు
పేప పోలాను. నాకేం లేదా! పోదా?"
ఆమెను బతిమాలేడు.

భగవంతుడు ఆమెనోట నిజం చె






తనకు మళ్ళీ జీవం పోశాడు. ఎంతటి ఆడద యినా అణిగి మణిగి ఉండక తప్పదు. ఎంత మేన ే ాడు కయినా మొగుడు మొగుడే. అంత చదువ ున్న వాడు వాడి ఖర్మ కాలిపోతే, పెళ్ళాంచేత ఉద ్యగం చేయించుకుంటాడా? అందులో ఈవిడ ేషాలు ఏమాత్రం తెలిసివచ్చినా గడప దాటనిసై డా? అక్కడితో ఆగుతుంది మనోరమ నాటకం. ంత టితో కుదురుతుంది మనోరమ సంకటం. గా ుపడ గలా సోలిపోడం సీటి నురగలా తేలిపోడం ంకె న్నాళ్ళు? అన్నీ చప్పగా కుదిరి మొహం ండా ముసుగు వేసుకుని ఏ వంటింట్లోనో ఏ ుండీ మండని కర్రల పొయ్యిదగ్గరో ఏడుస్తూంటే అ ాడు చూడాలి ఆ మోహినీ అవతారం! ఆ ఒళ్లు తెల ుని కబుర్లూ, ఆ నవ్వులూ, బస్సులోఉన్న బ ్సని మించిన ఆ స్పీడూ, ఇంకెన్నాళ్ళు? ఆవిడ రాజీ నామా పత్రం కాలేజీకి వచ్చిననాడు తనకు ట్టిన రోజని పొంగి వెంకటేశ్వర్రావు ఘనంగా ( పార్టీ చేశాడు.

## 5

అవిడ రిజైను చెయ్యడం ఖాయమే అని తెలి సినవాడు ఆ కాలేజీ విద్యార్థులలో సంచలనమే చెల రేగింది.

"బంకిమ చంద్రచటోపాధ్యాయ స పుటీ కరించిన 'విపిధ ప్రబంధం' ఆవిడే చెప్పాలి. ిరీశ చంద్రఘోష్ రచించిన 'బుద్ధదేబ చరిత' లో పద్యాలు ఆవిడ నోటనే వినాలి. టాగూరు గీతాంజలి ఆవిడే బోధ పరచాలి. ప్రపంచ సాహిత్యంలో ప్రసిద్ధ భాగమై కూచున్న వంగభాషా వాఙ్మయం పన్నె చిన్నెలు ఆవిడే చాటాలి. మరో లెక్చరరు దగ్గిర అవి ఆశించడం అనూహ్యం ... కనీసం యీ యేడాదయినా దీదీ కంటిన్యూ చెయ్యకపోతే మేం స్ట్రైయికు చేస్తాం" అని కాలేజీ యూనియన్ ప్రెసిడెంటుద్వారా ప్రిన్సిపాలుకు కబురు వెళ్ళింది. "ఆవిణ్ణి కాపురానికి వెళ్ళనియ్యకుండా మీ గోల ఏమిట్రా? మీరు స్ట్రయికు చేస్తే రేపొద్దున్న ఆవిడ మొగుడొచ్చి ఆకలి దప్పులు మాని కాలేజీ గేటు దగ్గిర సత్యాగ్రహం ప్రారంభించగల్డు" అన్నాడాయన నవ్వుతూ. కుర్రాళ్ళను సమాధాన పరచి పంపేసరికి అతని తలప్రాణం తోక్కి వచ్చింది.

ఇక 'సెండాఫ్' నాడు ఎంత హడావుడి జరిగిందో చెప్పలేం. పిల్లలందరూ ప్రెజంట్లతో ఆమెను ఉక్కిరి బిక్కిరి చేశారు ఆ సాయంకాలం ఆవిడ వెళ్ళిపోతుందని తెలిసి - సాయంకాలం అవు తున్నది కొద్దీ పిల్లల మొహాలమీద మరింత స్పష్టంగా విచార రేఖలు కనుపింప జొచ్చాయి. ఒకరిద్దరు ఉండబట్టలేక ఏడ్చేశారు కూడాను.

"మన వాళ్ళ పెళ్ళిళ్ళలో అప్పగింతలంటూ ఒక తంతు పెడతారు. దాన్లో ఉన్న 'స్పిరిట్' ఏమిటో ఇవాళ తెలుస్తోంది" అన్నాడు భాస్కర మూర్తి. ఫేర్‌వెల్‌పార్టీ, ఫొటో, టీపార్టీ అన్నీ అయి పోయాక మనోరమ భర్తను తీసుకువచ్చి వెంక టేశ్వర్రావుతో అంది.

"మా పెళ్ళికి మీ రొక్కరే రాలేదు. నేనెంత డిసపాయింట్ అయానో తెలుసా? వీరేనండి నేను చెబుతూ వచ్చానే ... ఎకనమిక్సు లెక్చరరు ఈ కొద్ది నెలల్లోనే పిల్లల దగ్గిర చాలా బాగా చెబుతా రని పేరు గడించారు. రోజూ మా కో ట్రావెలరు. ఎటొచ్చీ కొంచెం మితభాషిగాని మనిషి చాలా మంచి వారు. కదుపండి. రావుజీ. మిమ్మల్నే!"

రావుకి ముచ్చెమటలు పోశాయి. లోలోపల గొణుక్కున్నాడు.

"ఉద్ధరించావుగాని వెళ్లు ... కావాలంటే పంథమంది ఎక్స్ట్రాల చేత అప్పగింత పాట పాడి స్తాను. ఈ కాలేజీనీ, ఈ పరిసరాల్నీ ఇంత వరకు నువ్వు పావనం చేసిందిచాలు .... ఇక వెళ్ళు చిట్టి తల్లీ!"

మర్నాడు వెంకటేశ్వర్రావు చాలా హుషా రుగా వున్నాడు. ఆవాళ బస్సులో ఎప్పట్లా మనో రమ లేదు: "ఇప్పటికి భగవంతుడి దయవల్ల ఈ శని వదిలింది. నిజంగా యింత త్వరలో ఈ పీడ పోతుందనుకోలేదు. ఎప్పుడో ఋషులు రాసిపెట్టే శారు. ఆడది తిరిగీ, మగాడు తిరక్క చెడకూడ దన్నారు. అబల అన్నారు, చపల అన్నారు. అను క్షణం ఒకరి రక్షణలో ఉండాలన్నారు. ఇలాగే గద్దెనెక్కమన్నారా, బల్లగుద్ది చెప్పమన్నారా? ప్రతీ ఆడదానికి ఎంత రాసిపెట్టి ఉండాలో మనోరమకి అంతే జరగాలి. అంతే జరిగింది కూడాను!"


రావుకి తన ఆనందం ఎవరితోనైనా పంచు కోవాలనిపించింది. భాస్కరమూర్తి మొహంఎత్తి చూశాడు. అన్నీ కోల్పోయినట్టుంది అది.

"ఇన్నాళ్ళూ ఈ బస్సులో నేనే ప్రయాణం చేశానా అనిపిస్తోంది. ఒక్కరోజుకే ఇంత బోరిం గుగా ఉంటే యింక ముందు ముందెలాగో ...?"

మోహన్‌కూడా ఆ పక్కసీట్లోనే ఉన్నాడు. ఆఖరికి అతనుకూడా అన్నాడు.

"మనోడీది ఉండేది కాబట్టి మనకేం తెలిసేది కాదు. ఇక ఈ ఇంజను హోరూ, ఈ బ్రేకుల చప్పుడూ, కండక్టరు కేకలూ యివితప్ప మనకి మరొకటి వినపడవు. ఈ దినదినగండం ఇక మన వల్ల కాదు. కాలేజీ దరిదాపుల్లోనే ఒక రూం చూడండి భాస్కరమూర్తిగారూ, అక్కడే మనం పడి ఉందాం."

రావు ఖాళీగావున్న వెనక సీట్లోకి వెళ్ళిపో యాడు. అక్కడే కూచుని దీర్ఘంగా ఆలోచించాడు. తర్వాత వారం పదిరోజులు చాలాచోట్ల కూర్చుని దీర్ఘంగా ఆలోచించాడు. మనోరమ నిజంగావెళ్ళి పోయిందా? అక్కడేవుంటే మనోరమ ఒక్కచోటే ఉండేది. ఆమె వెళ్ళిపోయాక ఎక్కడ చూసినా మనోరమే!



ఆవాళ క్లాసులో కూచున్నా పాఠం చెప్పక వెంకటేశ్వర్రావు స్టూడెంట్సుకి ఏదో వర్కిచ్చి ఎప్పట్లా ఏకాంతంగా ఆలోచిస్తూ కూచున్నాడు. లెక్చర్ హాలు గేటుదగ్గర బంట్రోతు ఉన్నాడు. వాడిమొహం చూస్తే ఏమంటున్నట్టు ఉంది ? "క్షణం సుఖం తెలిసిన తల్లి... పెరుగూ పెరుగూ పదిరూపాయలనోటు చేతిలో పెట్టింది. పెద్దోళ్ళ వద్దిల్లా' కిటికీలోంచి దూరంగాచూస్తే ప్రిన్సిపాలు కనిపించాడు. ఆవాళ స్టాఫ్ కామన్‌రూంలో ఏమన్నాడు ? 'నా సర్వీసులో ఎందరో లెక్చరర్సుని చూశాను. ఇంత బాధ్యతాయుతంగా పని చేసిన వ్యక్తిని ఎక్కడా చూళ్ళేదు. ఇంత కొద్ది కాలంలోనే ఈ కాలేజీలో ప్రతి అంగుళానికి ఆత్మీయురాలై పోయింది. ఆమెను ఒక క్షణం మరచినా మనం మనుషులమే కాము."

దూరంగా హెడ్‌క్లార్కు ఎక్కడికో హడావిడిగా వెళుతూండడం కనిపించింది. వాణ్ణి చూస్తే మొదట్నుంచీ మంట. లేకపోతే ఆ వేళ కుర్రాళ్ళ దగ్గిర ఆవిణ్ణి వెనకేసుకొస్తూ ఏమిటి చూశాడు ?

"మీరింకా యింకా అవిణ్ణి ఇక్కడ వుండి పొమ్మని బలవంతపెట్టడం బాగుండదబ్బాయిలూ ! ఇంతగా అభిమానించిన యిందరు పిల్లల్ని ఒక్కసారి వదిలిపెట్టి వెళ్ళడానికి ఆ తల్లి ఎంత కుమిలిపోతోందో మీకేం తెలుసు ? కాని అంతా అలా వచ్చింది. ఈవిడ అత్తగారికి కీళ్ళవాతంతో ఒక్కసారి రెండుకాళ్ళూ పడిపోయాయి. కళ్ళు కూడా సరిగా కనబడవు. నిత్యం ఎవరో ఒకరి ఆసరా కావాలిట. ఏంచెయ్యమంటారు చెప్పండి ? ఆవిడకి ఏదిముఖ్యం ?"

"అస్తమానూ నవ్వేదానికి, తేలికయిన విలువ గలదానికి ముఖ్యమూ, అముఖ్యమూ అంటూ ఏముంటాయి. అంతా నాటకం !" అనుకున్నాడు రావు. దానికి వచ్చింది ఒకటే ఒకటి మోసం, మాయ ! లేకపోతే ఇంతమందిని ఒక్కసారి సమ్మోహితుల్ని చెయ్యగలదా ? వెంకటేశ్వర్రావు విద్యార్థులందర్నీ ఒక్కసారి తేరిపార చూశాడు. ఆ వెనక బెంచీవాళ్ళు తనగురించి చెప్పుకుని నవ్వినట్లయింది. మనోరమ ప్రవర్తన మంచిదిగాదని తాను చూచాయగా ఆమధ్య అనబోతే కొట్టినంతపని చేసిన రౌడీ ధవలు వాళ్ళే కదూ : పట్నానికి వెళ్ళి స్టేషనుదాకా ఆ దంపతుల్ని దిగబెట్టి వచ్చిన దౌర్భాగ్యులేకదూ ఈ ముందుబెంచీ వాళ్ళు !

లాభంలేదు, మనోరమ కలుషితం చేసిపారేసిన ఆ సంస్థలో తనకిక స్థానంలేదు. ఈ కరువు, కాటకాలు ఎందుచేత ఏర్పడుతున్నాయో దీన్ని ఎందుకు కలికాలమంటారో రావుకి ఒక్కసారిగా అర్థమయింది. లెక్చరు క్లాసులోంచి ప్రిన్సిపాలు రూంలోకి ఒక అంగలో వెళ్ళి రిజిగ్నేషను దాఖలు చేశాడు ఏవో రేనిపోని కారణాలు జతచేసి.

ప్రిన్సిపాలు అన్నాడు.

"లాభంలేదు .... మిమ్మల్ని మధ్యలో రిలీవ్ చెయ్యలేము !"

"మనోరమగార్ని ఎలా రిలీవ్ చేశారు ?"

"అది అడగడానికి మీ కధికారం లేదు. కావాలంటే పైకి రాసుకోండి. ఒక మన్త్ నోటీసయినా లేకుండా మిమ్మల్ని ఒదల్లేము !"

రావుకి పట్టుదల పెరిగింది. ఒక నెల జీతం కట్టి అప్పటికప్పుడు రిలీవు చేయించుకున్నాడు, 'ముందూ వెనకా చూసుకోకుండా సత్సాంప్రదాయాల్లేని యిలాంటి సంస్థల్లో దూరినందుకు యిదే ప్రాయశ్చిత్తం. కాన్యియ్యి పతివ్రత అయిన భార్య, ధనికుడైన మామగారూ నాకున్నారు. ఈ ముష్టి జీతం ఒకటేనా నాకు ముఖ్యం, మనశ్శాంతిగాని !"

వెంకటేశ్వర్రావు యింటికి చేరేసరికి రంగ హాల్లో ఉంది. ఆమె బదులుగా గూట్లో చీటీ ఉంది.

"దొత్తిగా పలకరిస్తే కసిరికొట్టే మీ వ్యవహారం ఈ వారం రోజుల్నుంచి చూస్తూంటే నేనూ ఓ మనిషి ననిపించుకోవడం ఎలాగో ఇవాళకి తెలిసింది. నాన్న ఆస్తి రెండు మేడలూ అమ్మేసి నా పేర వేసేసి కాశీవెళ్ళిపోయాట్ట. ఇవాళే కాయితాలూ, ఉత్తరమూ వచ్చింది. రక్షించాడు. నేనూ, నా నగలూ, నా ఆస్తీ క్షేమం. ఇంక నా ఏడుపు నాదే అనుకుంటే నాకు మరింత క్షేమం. నాతో మీ సంబంధం తెగిపోయిందని యిందు మూలముగా తెలియజేస్తున్నాను గనక మీరు మరో పెళ్ళి చేసుకోవచ్చు. ఇంట్లో కనిపెట్టుకుని వుంటుంది గనక మోకాళ్ళ వరకు తెగిన వనిత నెవరినైన పెండ్లాడిన బాగుండునని నా సలహా."

❋

